కరపత్రం
తెలుగు దిన పత్రిక
మంగళవారం జూన్ 16, 2026

# బొద్దింకలుగా మారిన మేధావులు !

# జైపూర్ లో చంప దెబ్బలు తిన్న అభిజిత్ దీప్కే

**శివప్రసాద్,మేనేజింగ్ ఎడిటర్**

**ప్రొఫెసర్,జర్నలిస్ట్,రాజకీయ విశ్లేషకుడిగా వివిధ రూపాల్లో కనిపించే ప్రొ. కె.నాగేశ్వర్ అసలైన మురికి బొద్దింక రూపం బయట పడింది.**

- **తెలంగాణలో గద్దర్ అవతార సృష్టి తో లాభం జరగడం లేదని కృత్రిమ ఉద్యమాల బాట పట్టిన కమ్యూనిస్ట్ ముఠాలు.**

- **మావోయిస్ట్ ఆయుధాల బలం, దన్ను జారిపోయిందని... కాక్రోచ్ జనతా పార్టీ బొద్దింకలుగా పరకాయ ప్రవేశం చేసిన జాతి వ్యతిరేక శక్తులు.**

- **నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం, విద్యాశాఖ వైఫల్యాలపై నిరసనగా సోషల్ మీడియా వేదికగా పుట్టుకొచ్చిన'కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళనలు ఇప్పుడు సరికొత్త రాజకీయ రంగు పులుముకుంటున్నాయి.**

కేవలం జెన్-జీ యువత, నిరుద్యోగులు తమ ఆవేదనను తెలియజేయడానికి స్వచ్ఛందంగా నిర్మిస్తున్న పోరాటంగా దీనికి కలరింగ్ ఇస్తున్నప్పటికీ..క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలను గమనిస్తే అసలు నిజాలు బయటపడుతున్నాయి.
హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ఉన్న ధర్నా చౌక్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమం దీనికి పక్కా నిదర్శనంగా నిలిచింది. విద్యార్థుల సమస్యల పరిష్కారం కంటే, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే ఏకైక లక్ష్యంగా సాగిన ఈ ధర్నా వెనుక కమ్యూనిస్టులు, ఆమ్ ఆద్మీ పార్టీ వంటి రాజకీయ శక్తుల ప్రమేయం స్పష్టంగా కనిపించింది.
హైదరాబాద్‌లో జరిగిన ఈ కాక్రోచ్‌ల ఆందోళనకు సామాన్య విద్యార్థుల కంటే కమ్యూనిస్టు పార్టీల అనుబంధ సంఘాల కార్యకర్తలు, ఆమ్ ఆద్మీ పార్టీ స్థానిక నేతలే ఎక్కువగా తరలివచ్చారు.
జెన్-జీ యువత పేరుతో స్టేజీని ఆక్రమించిన లెఫ్ట్ పార్టీల ప్రతినిధులు, మేధావుల ముసుగులో ఉన్న కొందరు పాతతరం విశ్లేషకులను ఆహ్వానించి సుదీర్ఘ ప్రసంగాలు ఇప్పించారు.




ఈ క్రమంలోనే నాగేశ్వర్ లాంటి వారిని ప్రత్యేకంగా పిలిపించి మాట్లాడించడం గమనార్హం.
సమస్యల తీవ్రతను పక్కనపెట్టి, కేవలం కేంద్ర ప్రభుత్వంపై బురదజల్లడమే అజెండాలుగా సాగిన ఈ ప్రసంగాల్లో ఎప్పటిలాగే పాతకాలపు ఊకదంపుడు రాజకీయం ప్రదర్శితమైంది.
వేదికపై మాట్లాడిన ప్రొఫెసర్ నాగేశ్వర్.. "కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గారు రాజీనామా చేస్తే నేనేమీ ఇక్కడ కేంద్ర మంత్రిని అయిపోను" అంటూ పసలేని పోలికతో, కపట శైలిలో కామెంట్స్ చేశారు.

- **విద్యా వ్యవస్థలో మార్పుల కోసం తాము పోరాడుతున్నామే తప్ప, రాజకీయ పదవుల కోసం కాదంటూ ఆయన చెప్పిన ఈ మాటల వెనుక ఉన్న అతి తెలివితేటలు ఎప్పటిలాగే స్పష్టంగా అర్థమవుతున్నాయని నెటిజన్లు పెదవి విరుస్తున్నారు.**

**రాజకీయాలు కాక్రోచ్ లుగా మారిన మేధావులు !**
నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం, విద్యాశాఖ వైఫల్యాలపై నిరసనగా సోషల్ మీడియా వేదికగా పుట్టుకొచ్చిన'కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళనలు ఇప్పుడు సరికొత్త రాజకీయ రంగు పులుముకుంటున్నాయి. కేవలం జెన్-జీ యువత, నిరుద్యోగులు తమ ఆవేదనను తెలియజేయడానికి స్వచ్ఛందంగా నిర్మిస్తున్న పోరాటంగా దీనికి కలరింగ్ ఇస్తున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలను గమనిస్తే అసలు నిజాలు బయటపడుతున్నాయి.

హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్‌లో




నిర్వహించిన నిరసన కార్యక్రమం దీనికి పక్కా నిదర్శనంగా నిలిచింది.

విద్యార్థుల సమస్యల పరిష్కారం కంటే, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే ఏకైక లక్ష్యంగా సాగిన ఈ ధర్నా వెనుక కమ్యూనిస్టులు, ఆమ్ ఆద్మీ పార్టీ వంటి రాజకీయ శక్తుల ప్రమేయం స్పష్టంగా కనిపించింది.

హైదరాబాద్‌లో జరిగిన ఈ కాక్రోచ్‌ల ఆందోళనకు సామాన్య విద్యార్థుల కంటే కమ్యూనిస్టు పార్టీల అనుబంధ సంఘాల కార్యకర్తలు, ఆమ్ ఆద్మీ పార్టీ స్థానిక నేతలే ఎక్కువగా తరలివచ్చారు.

- **జెన్-జీ యువత పేరుతో స్టేజీని ఆక్రమించిన లెఫ్ట్ పార్టీల ప్రతినిధులు, మేధావుల ముసుగులో ఉన్న కొందరు పాతతరం విశ్లేషకులను ఆహ్వానించి సుదీర్ఘ ప్రసంగాలు ఇప్పించారు.**

మొదట్లో సోషల్ మీడియాలో వ్యంగ్యాత్మక మీమ్స్‌తో ఆకట్టుకున్న ఈ 'కాక్రోచ్' ఉద్యమం.. క్షేత్రస్థాయికి వచ్చేసరికి పూర్తిగా పాతకాలపు పొలిటికల్ పార్టీల చేతుల్లోకి వెళ్లడంతో దీని అసలు ఉద్దేశమే దెబ్బతింటోంది.
ఇది జెన్-జీ యువత స్వచ్ఛందంగా చేస్తున్న పోరాటం కాదని, దీని వెనుక ప్రతిపక్షాల వ్యూహాత్మక మద్దతు, రాజకీయ శక్తుల హస్తం స్పష్టంగా ఉందన్న కారణంతోనే సాధారణ విద్యార్థుల నుంచి, సామాన్య ప్రజల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లభించడం లేదు.
సోషల్ మీడియాలో స్పందన ఉందన్న భ్రమ కల్పించి యువతను రోడ్లపైకి రప్పించి ఒక రెడీ మేడ్ తిరుగుబాటుకు వ్యూహరచన చేసిన మోడీ వ్యతిరేక శక్తులు మళ్ళీ ఒకసారి ఖంగుతిన్నాయి.
భారత యువత మానసిక చైతన్యాన్ని పసిగట్టలేని ఈ గుడ్డి వ్యతిరేకత తో భారత దేశ సోరోస్ ముఠా వెల్లకిలా పడింది.
పశ్చిమ బెంగాల్,అస్సాం,తమిళనాడు,కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో భారత ప్రజల నిజమైన ఆకాంక్షను చూసి కూడా కిరాయి ఉద్యమాలు చేస్తున్న అమెరికా,చైనా,జిహాదీ శక్తుల కుట్రలను భారత యువత స్పష్టంగా గుర్తించింది..

- **ఈ జాతీయ భావ వెల్లువను గుర్తించలేని కమ్యూనిస్ట్, హిందూ వ్యతిరేక సెక్యులర్లు తమ ప్రభావాన్ని కోల్పోయారు.. ఈ కుహనా ప్రగతి శీల,ప్రజాస్వామ్య,ఉదార వాద ముఠాలకు తప్ప,ఈ విషయం అందరికీ అర్థం అయ్యింది**

**అభిజిత్ దీప్కేకు జెన్ జి చంప దెబ్బలు!**
నిన్న 15 మే 26 రోజున రాజస్థాన్ లోని జైపూర్ లో సమావేశానికి చేరుకున్న కాక్రోచ్ జనతా పార్టీ స్థాపకుడు అభిజిత్ దీప్కే ను కొంతమంది పలుమార్లు చంపల పై కొట్టారు.వీరిలో కొంతమందిని పోలీసులు వెంటనే అరెస్ట్ చేసారు.

**అరెస్ట్ అయిన వారు జెన్ జి తరం యువకులు.**
అభిజిత్ దీప్కేదేశంలో శాంతి యుత వాతావరణానికి భంగం కలిగిస్తూ అశాంతి ని రేపడానికి కుట్రలు చేస్తున్న వారి చేతిలో కీలుబొమ్మ అని,ఇతడు జిహాదీ మనస్తత్వాన్ని కలిగిఉన్న ఒక విద్రోహి అని పోలీసులు అదుపులోకి తీసుకున్న జెన్ జి యువకులు అన్నారు.
అయితే, రాజకీయ విశ్లేషకులు ఈ సంఘటనను కేజ్రీవాల్ నాటకాలకు నకలు అని అభివర్ణించారు.

- **ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు కేజ్రీవాల్ కూడా గతం లో ఢిల్లీ లో ఒక ఆటో డ్రైవర్ తో చంప దెబ్బలు తిని,అతని ఇంటికి వెళ్ళి శాంతి దూత గా తనకు తాను చాటుకున్న ఘటన ను ఉదహరించారు.**

సిజెపి కి ప్రజల్లో అనుకున్న ఆదరణ లభించడం లేదని,ప్రజలను కదిలించలేక పోతున్నామని ఈ చంప దెబ్బల నాటకం ఆడుతున్నారని అనుకోవచ్చు. దెబ్బల నాటకం తో ప్రజల్లో సానుభూతి పొంది బిజెపి వ్యతిరేక ప్రచారం చేయవచ్చని సిజెపి వ్యూహకర్తల వ్యూహం కావొచ్చని ఈ దెబ్బల నాటకం ఆడి ఉండవచ్చనే కోణం కూడా విస్మరించలేమని విజ్ఞుల అభిప్రాయం

- **ఏదేమైనా అమెరికా గడ్డపైన పురుడు పోసుకున్న ఈ బొద్దింకల నాటకం మాత్రం భారతదేశ శత్రువుల కుట్ర అనే అభిప్రాయం నిజమే అనిపిస్తుంది.**

## నకిలీ పత్రాల కేసులో నలుగురు అరెస్ట్

# తహసీల్దార్ సంతకం ఫోర్జరీ

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**
జగిత్యాల జిల్లా మెట్ పల్లి లో తహసీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసి, నకిలీ ముద్రలతో తప్పుడు పత్రాలు సృష్టించిన కేసులో నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు.రాజుల దేవి నర్సయ్య, కలికోట వేణు, లోలపు గణేష్, పాకాల రాకేష్ లను మెట్ పల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి కంప్యూటర్ పరికరాలు, రబ్బరు స్టాంపులను స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో బెజ్జారపు మధుసూదన్, అంగారి శంకర్ పరారీలో ఉన్నట్లు సమాచారం.ప్రభుత్వ పత్రాలను ఫోర్జరీ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ఈ సంఘటన 2026 జూన్ 14న వెలుగులోకి వచ్చింది.
ఈ సంఘటన మాత్రమే కాదు. కోరుట్ల మెట్టుపల్లి లో భూ బకాసురులు చాలామంది ఉన్నారని చాలా సంఘటనలు చెబుతున్నాయి.
దొంగ రికార్డుల సృష్టి మాత్రమే కాదు భూలొసుగులను వాడుకొని అమాయకులను చిత్రవధకు గురి చేస్తున్న కిరికిరి రాయుళ్లు చాలామంది తెల్ల బట్టల్లో తిరుగుతున్నారని బహిరంగంగా ప్రజలు మాట్లాడుకుంటున్నారు.



రెవెన్యూ రికార్డుల్లోని, రిజిస్టర్ డాక్యుమెంట్లలోని విషయాలను చెడు దృష్టితో లిటిగేషన్లు రేపుతున్నారు.డాక్యుమెంట్ల ఆధారంగా మాత్రమే కోర్టులు కేసులు నమోదు చేస్తాయని అందరికీ తెలుసు.బలహీనులు అమాయకులు ఈ లిటిగేషన్ల లో పడి విసిగి వేసారి ఈ కిరికిరి రాయుళ్ల చేతిలో నలిగిపోతున్నారు. చివరికి మధ్యవర్తిత్వం పేరుతో ఈ కిరికిరి రాయుళ్లు ఇచ్చినంత తీసుకొని బాధితులు కన్నీళ్ళతో కాంప్రమైజ్ అవుతున్నారు.కోరుట్ల మెట్టుపల్లి లో ఇటువంటి కిరికిరి రాయుళ్లు హైదరాబాదులోని ఒకరిద్దరు అడ్వకేట్ల సహకారంతో భూమిపైన స్టే లాంటి ఏదో ఒక ఆర్డర్ తీసుకొని గల్లా ఎగరేసుకొని తిరుగుతుంటారు.హైదరాబాదు కు, హైకోర్టుకు వెళ్లలేని నిర్భాగ్యులు,అక్కడ అడ్వకేట్ లను నియమించుకోవాలని ఆర్థిక సమస్యలతో, చివరికి అయిన కాడికి, ఇచ్చిన కాడికి తీసుకొని తమ భూములు వదులుకుంటున్నారు.
ఇది పక్కా వైట్ కలర్ నేరమే అయినప్పటికీ చట్ట పరిధిలో సివిల్ వివాదం లోనికి ఈ సమస్య నెట్టి వేయబడడం వల్ల రెవెన్యూ అధికారులు కూడా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితికి చేరుకుంటారు.
"ఈ హైకోర్టు ఆట" తో చాలామంది అమాయకులు పేదలు తమ న్యాయమైన హక్కులు కోల్పోతున్నారన్న విషయం వాస్తవం.
రెవెన్యూ అధికారులు ఈ మోసాలను పసిగట్టి ఆధారాలతో పోలీస్ లకు బదిలీ చేస్తూ తగిన ఆదేశాలిస్తే తప్ప ఈ కిరికిరి రాయుళ్ల ఆటలు ఆగిపోవు.సివిల్ కేసుల్లోని మోసాలను రెవెన్యూ అధికారులు పోలీసుల విచారణకు పంపితే అప్పుడు పోలీస్ అధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకుని క్రిమినల్ నేర విచారణగా స్వీకరించి తగిన చర్యలు తీసుకుంటారు.

- **ఇటువంటి చట్టబద్ధ వివాదాల్లో బాధితుల పక్షాన రెవెన్యూ అధికారులు మానవత్వంతో తగిన సహాయ సహకారాలు అందించాలని అందరూ కోరుకుంటున్నారు.**

## నిషేధిత సర్వే నెంబర్లను జాబితా నుండి వెంటనే తొలగించాలి



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడిపల్లి మండలం చెంగిచెర్ల గ్రామపంచాయతీ పరిధిలోని నిషేధిత జాబితాలో ఉన్న సర్వే నెంబర్లను వెంటనే తొలగించాలని ఉప్పల్ బిల్డర్ అసోసియేషన్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించింది. దశాబ్దాలుగా ప్రజలు నివాసాలు ఏర్పాటు చేసుకుని పన్నులు చెల్లిస్తున్నా, ఆ భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అసోసియేషన్ తెలిపింది. అర్హమైన సర్వే నెంబర్లను నిషేధిత జాబితా నుంచి తొలగించి ప్రజలకు న్యాయం చేయాలని కోరింది. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, కొత్త రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల హక్కుల దుర్వినియోగం అరికట్టాలి సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ -మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలోని కొర్రెముల, సుప్రభాత్ టౌన్ షిప్ కమ్యూనిటీ హాల్‌లో సోమవారం ప్రపంచ వృద్ధులపై దుర్వినియోగ అవగాహన దినోత్సవం సందర్భంగా డెమొక్రటిక్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వృద్ధులపై జరుగుతున్న శారీరక, మానసిక, ఆర్థిక, సామాజిక దుర్వినియోగాలను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని రాష్ట్ర అధ్యక్షులు తోట రంగయ్య, ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, వెంకటేశ్వర్లు, ఇన్నారెడ్డి, యాదిరెడ్డి, బి.మన్యం, భిక్షపతి, ప్రభాకర్, రాజనర్సు, బీరయ్య, కొట్టే మల్లయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం హైదరాబాద్, మేడ్చల్ లో జరిగింది.



## మోడీ నేతృత్వంలో దూసుకుపోతున్న ఇండియా

**- దేశాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తున్న ప్రధాని**
**- మెడికల్ టెక్నాలజీ సహా ఆధునిక పరికరాల తయారీలో ముందంజ**
**- కేపిటలిస్టుల రౌండ్ టేబుల్ సమావేశంలో సిఎం చంద్రబాబు**

ప్రధాని మోదీ దేశాన్ని అద్భుతమైన వేగంతో అభివృద్ధి చేస్తున్నారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనియాడారు. మెడికల్ టెక్నాలజీ సహా ఆధునిక పరికరాల తయారీలో భారత్‌ది అగ్రస్థానమన్నారు. ఎలక్ట్రానిక్స్ పరికరాలు భారత్ నుంచి ఎగుమతి అవుతున్నాయని సీఎం వెల్లడించారు. సింగపూర్ పర్యటనలో చంద్రబాబు నాయుడు బిజీబిజీగా గడుపుతున్నారు. కాపిటలిస్టుల రౌండ్‌టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. భారత్ సంస్కరణలతో దూసుకుపోతున్న అతిపెద్ద ఆర్థికశక్తి అని అన్నారు. చైనా లాంటి దేశాలు ఆర్థిక అభివృద్ధి సాధించటానికి దశాబ్దాల కాలం పట్టిందని.. కానీ భారత్‌కు అంత సమయం పట్టడం లేదని చెప్పుకొచ్చారు. 5వ జనరేషన్ యుద్ధ విమానాల తయారీ సహా ఇతర ఉత్పత్తులు వస్తున్నాయని అన్నారు. డెమోగ్రాఫిక్ డివిడెంట్‌తో అతిపెద్ద యువశక్తి కలిగిన మానవ వనరులను భారత్ కలిగి ఉందన్నారు. ఏపీలో తయారీ రంగాన్ని ప్రోత్సహించేలా వన్ ఫ్యామిలీ వన్ ఆంత్రప్రెన్యూర్ విధానాన్ని అనుసరిస్తున్నామన్నారు. భూ సమీకరణ అనే కొత్త విధానం ద్వారా ప్రాజెక్టులకు భూములు ఇస్తున్నామని.. అమరావతి రాజధాని ఈ ప్రాతిపదికనే నిర్మిస్తున్నామని చెప్పారు. ఆమ్కా, గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ పరిశ్రమలకు భూములను కేటాయించామని తెలిపారు. శ్రీసిటీ లాంటి ప్రత్యేక పారిశ్రామిక వాడలు పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని సీఎం అన్నారు. పౌర సేవలతో పాటు అన్ని అంశాలకూ టెక్నాలజీని అనుసంధానించామన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పెట్టుబడులకు ఆస్కారం ఉందని తెలిపారు. వెంచర్ కాపిటలిస్టులు ఆ సంస్థ తయారు చేసిన స్టార్టప్‌లకు పెట్టుబడులు అందించే అవకాశం ఉందన్నారు. అత్యుత్తమ ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు వెంచర్ కాపిటలిస్టులు ముందుకు రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఈ సమావేశానికి సింగపూర్‌లోని భారత హైకమిషనర్ శిల్పక్ అంబులే, ఏపీ మంత్రి నారాయణ, సింగపూర్ స్టార్టప్ వెంచర్ కాపిటలిస్టులు హాజరయ్యారు.

